శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 12319 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.411 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.817 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## సీఎం పర్యటన విజయవంతం చేసిన అందరికి అభినందనలు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, కలెక్టరేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు విభాగం సిబ్బంది, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయడంతో ఎటువంటి లోటు పాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన సజావుగా పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఉత్సాహం, నిబద్ధతతో భవిష్యత్‌లో కూడా అత్యంత ప్రముఖులు, ప్రముఖుల పర్యటనలను, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పటిష్ట బందోబస్త్ నడుమ ప్రశాంతంగా సీఎం పర్యటన



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన ప్రతిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి ఎస్పీ అజిత వేజెండ్ల హెలిపాడు వద్ద స్వాగతం పలికారు. సమయ పాలనతో బందోబస్తు నిర్వహించిన హోమ్ గార్డు సిబ్బంది నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరికీ ఎస్పీ అభినందనలు తెలిపారు. హెలిపాడ్, స్కూల్, గోశాల, విశ్వ సముద్ర బయో ఎనర్జీ కంపెనీ తదితర ప్రదేశాలలో సహేతుకంగా మెలుగుతూ ప్రశాంతంగా బందోబస్త్ ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. బందోబస్త్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన సూచనలు ఇచ్చారు. ఎటువంటి అంతరాయం లేకుండా విద్యార్థుల ముఖాముఖి, రూట్, పార్కింగ్, కాన్వాయ్, కమ్యూనికేషన్ మొదలగు అన్ని సెక్టార్‌లలో బందోబస్త్ సమర్ధవంతంగా నిర్వహించారు. సహకరించిన కంపెనీ యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## అనాధలైన పిల్లలను అమ్మలా ఆదుకుంటా ఎమ్మెల్యే

### తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పిల్లలకు రూ.2 లక్షల ఆర్ధిక సహాయం



**ఇందుకూరుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం అరుంధతి వాడకు చెందిన చలగల శ్రీనివాసులు కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అండగా నిలిచారు. గత నెలలో దుర్ఘటన జరిగిన వెంటనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటింప చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన విశ్వంత్, సింధు ప్రియల పేరిట 2 లక్షల రూపాయలు బ్యాంకు నందు ఫిక్స్ డిపాజిట్ చేసి మరో సారి మానవతా విలువలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, పి.చెంచు కిషోర్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, దాసరి విజయ్ కుమార్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడుని కలిసిన వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వ సముద్రం బయో ఇథనాల్ ప్లాంట్, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు సీఎంని కలిశారు. ఈ సందర్భంగా సీఎంకి వారు స్వాగతం పలికారు.

## మాలేపాటికి తీవ్ర అస్వస్థత



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం తీవ్ర అస్వస్థతకు గురి కావడం జరిగింది. ఆయనను వెంటనే విజయవాడలోని ప్రైవేటు హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

## రూ. 200 కోసమే రెండు హత్యలు

### - గస్తీ వైఫల్యానికి నిదర్శనం

**నెల్లూరు క్రైమ్ అక్టోబర్ 10, ప్రభాత వార్త :** గతంలో హత్యలు అంటే కక్షలు కార్పణ్యాలు, ఆధిపత్య ధోరణి ప్రదర్శించుకోవడం, సుఫారి కోసం జరుగుతుండడం సర్వసాధారణం. కానీ వందకో, రెండోదలకో హత్య చేయడం పరిపాటిగా మారిపోయింది. రెండు రోజుల కిందట సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జంట హత్యాలోనూ ఇదే జరిగింది. ఇద్దరు నిందితుల్లో కే.మనోజ్ 19 ఏళ్లకే 12 కేసులు..మధిర సాయి 20 ఏళ్లకే అత్యాచారం, హత్య కేసుల్లో నేరస్థులు. మృతుడు శివని రూ. 200 అడిగారు, లేదు అనడంతో కర్రలు, కత్తులు,రాళ్లతో కొట్టి చంపారు. మరో మృతుడు పోలయ్య అటు వెళుతూ ఇదేంటని నేరస్తులను ప్రశ్నించాడు అంతే పోలయ్యను డబ్బులు అడిగారు లేదని చెప్పడంతో పోలయ్యను కూడా శివ మాదిరే కత్తులతో పొడిచి, రాళ్లతో తల పగల గొట్టి ఊపిరి ఉండగానే కాలువ లో పడేసారు. పోలీసులు నేరం జరిగాక నేరస్తులను పట్టుకుంటున్నారు. కానీ తరచూ నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా మాత్రం పట్టించుకోవడం లేదు. పోలీసులు వైపు పెద్ద రౌడీ షీటర్లను జైలుకు పంపిస్తూ, కౌన్సిలింగ్ ఇస్తూ వున్నా చోటా పోకిరీలు మాత్రం చెలరేగి పోతున్నారు. ఈ జంట హత్యల విషయంలో సంతపేట సీఐను సస్పెన్షన్ చేస్తూ చేతులు దులుపుకున్న పోలీస్ శాఖ అసలు తరచూ నగరంలో ఎందుకు ఇలా హత్య జరుగుతున్నాయి అనే అంశంపై పూర్తిస్థాయి దృష్టి సారించడం లేదు. నగర డిఎస్‌పి తరచూ జరుగుతున్న హత్యలు, హత్యాయత్నాల గురించి పూర్తిస్థాయిలో దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వలసలుపూర్తిస్థాయిలో దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగర వాసులు భావిస్తున్నారు.

## జిల్లాకు జాతీయ మానవ హక్కుల కమిషన్ బృందం రాక

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా లో పర్యటన చేయనుంది. నెల్లూరు జిల్లా కు చెందిన ఆర్.ఎ.లక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌లో, అల్లిమడుగు గ్రామ పంచాయతీ నెల్లూరులోని ఆర్.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల డ్రైనేజీ అవుట్‌లెట్‌ను కంకర పేర్చడం, మట్టిని అడ్డుకోవడం వల్ల మురుగునీరు కళాశాల ప్రాంగణంలోకి తిరిగి ప్రవహించే అవకాశం ఉందని ఆరోపించడంతో దీని మేరకు 13.10.2025 నుండి 16.10.2025 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో స్పాట్ ఎంక్వైరీ కోసం ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం జిల్లాలో పర్యటించనున్నారు.

## భవిష్యత్తులో భారత్ అగ్రగామి

- పీ4 తో పేదరిక నిర్మూలన
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







**వెంకటాచలం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** భారతదేశం 2047 కల్లా ప్రపంచంలో అభివృద్ధి పరంగా ప్రథమ స్థానంలో నిలుస్తుందని,అదే తరహా లో మన రాష్ట్రం కూడా దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు ప్రాజెక్టులు 1) నంద గోకులం హైస్కూల్ 2) గోశాల 3)విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంటను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగ ప్రారంభించారు.ముందుగా నంద గోకులం లో లైఫ్ స్కూల్ను పరిశీలించి విద్యార్థులతో కొంత సేపు ముకాముఖిగా మాట్లాడారు.అక్కడ నుంచి గోశాలకు చేరుకొని అక్కడ చేపడుతున్న ఎద్దులతో గొలుసుతో కరెంటు ఉత్పత్తి చేయడం మొదటగా చూస్తున్నాను అని అన్నారు.ఈ కరెంటు ఉత్పత్తి వల్ల 5 యూనిట్లు కరెంటు ఆదా అవుతుందన్నారు. విశ్వసముద్ర ఫౌండేషన్ చైర్మన్ చింత శశిదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ప్రాజెక్టులు పేద విద్యార్థులు,రైతులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు.దేశంలో ధనికులు ఉన్న ఇలాంటి ఆలోచనలు కొంత మందేకే వస్తాయన్నారు.4 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ను ఉత్పత్తి చేస్తుందన్నారు.దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరుగుతోందన్నారు.రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ దేశ ప్రగతికి తోడ్పడుతున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే కాన్సెప్ట్ లో భాగమే పీ4, డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు, చేయూత ఇవ్వడమూ ముఖ్యమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లటం అందరు కృషి చేయాలన్నారు. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావ్,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగుండ్ల రామకృష్ణ, నాగేశ్వర్ రావ్,విజయశ్రీ ,కోట్టమరెడ్డి శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పి అజిత,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 2047కి భారత్ నెంబర్ 1

- ఏపీని నెంబర్ 1 గా తయారు చేయడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







**వెంకటాచలం, అక్టోబరు 10, ప్రభాతవార్త :** 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని . ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుందిని నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలోనే శుక్రవారం మూడు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.రూ.88 వేల కోట్లతో దేశ చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందన్నారు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు.ఇథనాల్ ప్లాంట్ ద్వారా పర్యావరణానికి మేలు కలగటంతో పాటు రైతులకూ ఆదాయం కలుగుతుందన్నారు.నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్ల ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయిన్నారు . భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఉంచుతామన్నారు .కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం పోర్టులు కూడా జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి.దగదర్తి విమానాశ్రయం కూడా త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతోంది.తద్వర జిల్లాకు మరింత ఆదాయం తో పటు ఉపాధి అవకాశాలు మెండు గా ఉంటాయి అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావ్,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగుండ్ల రామకృష్ణ,నాగేశ్వర్ రావ్,విజయశ్రీ ,కోట్టమరెడ్డి శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పి అజిత,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు విపిఆర్ దంపతుల చేయూత

- ఉత్తమ ప్రతిభ చూపిన భవిత విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం
- షైనింగ్ స్టార్ అవార్డులు 2025 కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్న విపిఆర్ దంపతులు
- విద్యార్థుల చదువులకు అండగా ఉంటామని నాడు హామీ
- నేడు ఆర్థిక సహాయం అందించడంతో విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



**కోవూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ గొప్ప మనసును చాటారు. తాము మాట ఇస్తే తప్పకుండా అండగా నిలబడతామంటూ రుజువు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిస్తూ.. మంచి ఫలితాలు సాధించిన దివ్యాంగ విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. గురువారం విపిఆర్ నివాసంలో కళాశాల ఫీజుల నిమిత్తం విద్యా స్వరూపిణికి 1 లక్ష 30 వేలు, సిరివల్లికి 1 లక్ష 25 వేలు, భవాని పూజితకు 30 వేలు అందజేశారు, వారి తల్లిదండ్రులకు ఈ మేరకు నగదు అందజేశారు.ఈ ఏడాది జూన్ 9న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు, పొదలకూరు భవిత కేంద్రాల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యా స్వరూపిణి, భవాని పూజిత, సిరివల్లి అనే దివ్యాంగ విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు సాధించారు. ఈ నేపథ్యంలో వారి ప్రతిభను గుర్తించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ముగ్గురు చిన్నారుల ఉన్నత చదువులకు తాము అండగా ఉంటామని నాడు హామీ ఇచ్చారు. చిన్నారుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థుల ఫీజుల నిమిత్తం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా స్వరూపిణికి 1 లక్ష 30 వేలు, సిరివల్లికి 1 లక్ష 25 వేలు, భవాని పూజితకు 30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు చిన్నారులను ఆశీర్వదించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. వారు ఎంత వరకు చదువుకుంటే అంతవరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. విపిఆర్ దంపతుల చేయూతపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అడగకుండానే అండగా నిలిచి తమ పిల్లల చదువుల బాధ్యతను తీసుకున్నవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. ఏపీసీ వెంకట సుబ్బయ్య, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రసాద్‌రావు, ఎంఈవో మురళి, ఐఈఆర్‌టీలు తదితరులు

## సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు విచ్చేసిన సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలబొకెను అందజేసి స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- ఉదయగిరి వుడ్ కట్లరీ కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించండి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సూచించిన సీఎం



**నెల్లూరు, కలెక్టరేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** శుక్రవారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో నందగోకులం లైఫ్‌స్కూల్, నంది పవర్‌బుల్ ప్రాజెక్టు, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఈథనాల్ ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా, హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉదయగిరి ఉడ్ కట్లరీని బహుకరించగా సీఎం చాలా బాగుందని కితాబిచ్చారు. సంప్రదాయ చెక్క పనిని ఆధునిక రూపంలో తీర్చిదిద్దుతూ తయారు చేసే ఈ చెక్క కట్లరీలు స్పూన్లు, ఫోర్కులు, కత్తులు, బౌల్స్, వంట సామాన్లు, డెకరేటివ్ వస్తువులు అందం, నాణ్యతలో ప్రత్యేకమైనవిగా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపుపొందాయి. సుమారు 150 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కళ ఇప్పుడు ఉదయగిరి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ప్రతి వస్తువు జాగ్రత్తగా చేతిపనితో, నాణ్యమైన పరికరాలతో రూపొందించబడుతుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కళను నేటి తరం కళాకారులు ఆధునిక డిమాండ్‌కి అనుగుణంగా పునరుద్ధరిస్తూ, వారికి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలో హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించడం వలన కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారి ఆర్థిక పరిస్థితి మారుతుందని, జిల్లాలో స్వయం ఉపాధికి అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం సూచించారు.

## విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని పలు విత్తనతయారీ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా శ్రీ సీడ్స్, శ్రీ నాగార్జున సీడ్స్ విత్తన తయారీ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగినది. రభీ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలను రైతులకు అందేలా చూడడానికి ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. నకిలీ విత్తనాల అమ్మితే కఠినమైన చర్యలు ఉంటాయని దుకాణ దారులను విజిలెన్స్ అధికారులు హెచ్చరించడం జరిగినది. ఇప్పటికే మండల వ్యవసాయ అధికారి ఎ. లలిత దాదాపు 53 వరి విత్తన నాములను సేకరించి నాణ్యత ప్రమాణాల పరీక్షల కొరకు సీడ్స్ టెస్టింగ్ ల్యాబ్స్ కు పంపడం జరిగిందని ఆమె తెలియజేశారు. విత్తన తయారీ కేంద్రాల రికార్డ్స్ ను తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలో విజిలెన్స్ సీఐ ఎస్.కె సుభాన్, ఎ.ఓ.పి. వేణుగోపాల్, విజిలెన్స్ టీం మరియు కావలి మండల వ్యవసాయ అధికారి ఎ. లలిత పాల్గొనడం జరిగినది.

## చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి



**పొదలకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** చెట్టుకు ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పొదలకూరు పట్టణానికి సమీపంలోని సంగం రోడ్డు మార్గంలో శుక్రవారం చోటుచేసుకొంది. స్థానికుల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన ప్రదేశానికి చేరుకున్న ఎస్ఐ ఎండి హనీఫ్ మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఒంటిమీద ఎటువంటి గాయాలు లేకపోవడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్న కొమ్మకు ఉరేసుకోవడంతో మృతిపట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## హత్యలు జరిగినప్పుడల్లా సీఐలను బదిలీ చేయడాన్ని ఖండిస్తున్నాం

– బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో హత్యా నేరాలు పెరిగిపోతున్నాయని, వాటిని అదుపు చేయాల్సిన పరిస్థితుల్లో పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాల్సి ఉందని, అలా కాకుండా హత్య జరిగినప్పుడల్లా ఆ ప్రాంతానికి సంబంధించిన సీఐని సస్పెండ్ చేయడం సబబు కాదని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కత్తులతో పొడుచుకోవడం హత్యలు చేయడం సాధారణ ప్రక్రియగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో ఒంటరిగా తిరిగేవారు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే వారు అభద్రతాభావంతో ఉన్నారన్న విషయాన్ని పోలీసులు గ్రహించాల్సి ఉందన్నారు. రౌడీ షీటర్లపై నిఘా పెడుతున్నారే గాని, గంజాయి బ్యాచ్‌లను పోలీసు యంత్రాంగం వదిలేస్తుందని, గంజాయి విక్రయించే వారి ఆట కట్టించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 12 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వ నివేదికలే చెప్తున్నాయని, ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలిసిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఏ పోలీసు అధికారి అలసత్వం చూపరని, నేరాలు– ఘోరాలు జరిగిన వెంటనే అధికారులను బాధ్యులను చేయడం వలన, ప్రజలలో పోలీసు విధులు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారనే అపవాదును పోలీసు శాఖ మూటకట్టుకుంటుందని అన్నారు. హత్యలు జరిగినప్పుడల్లా సీఐలను సస్పెండ్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బోర్డు మీటింగ్ సమావేశంలో పాల్గొన్న వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త –వైద్యం :** విజయవాడ కనూర్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్, కమీషనర్ మంజీర్ జిలాని సమూన్, చైర్మన్ తోట సుధీర్ అధ్యక్షతన జరిగినటువంటి బోర్డు మీటింగ్ సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి.

## వల్లూరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** దివంగత మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యుడు, ఉమ్మడి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి గ్రామానికి సుదీర్ఘకాలం సర్పంచ్‌గా పనిచేసిన వల్లూరు సూర్య ప్రకాష్‌రావు 86వ జన్మదినం సంద ర్భంగా మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూర్య ప్రకాష్ రావును కలిసి బొకే అందజేసి శుక్రవా రం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్‌రావు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డితో గల అనుభవాన్ని నెమరు వేసుకున్నారు. ఓజిలి మండల ఏర్పాటు, అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించారని నాటి జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కలువబాల శంకర్‌రెడ్డి, దండిగుంట సీతారా మయ్య, వల్లూరు రమేష్, రాయసం దామోదర్‌రావు, తదితరులు ఉన్నారు.

## బిడ్డకు ముర్రుపాలు శ్రేష్టం



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా తెలిపారు. కోవూరులోని తూర్పు అరుంధతి వాడ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాల సందర్భంగా పౌష్టికా హారంపై గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రుపాలలో చిన్నారులకు వ్యాధి నిరోధక శక్తిని ఘననీయంగా పెంచే బలవర్ధకమైన పౌష్టికాహారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పుట్టిన బిడ్డకు ఆరునెలలు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందజేయాలన్నారు. అదేవిధంగా గర్భవతులు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త అన్నపూర్ణ, తదితరులు ఉన్నారు.

## వైకేఆర్అండ్‌కే డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్



**కోవూరు, అక్టోబరు10ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్ అండ్ డిగ్రీ కళాశాలలో వాణి జ్య విభాగంలో అధ్యాప కులుగా పనిచేస్తున్న డాక్టర్ పంచా క్షరి సురేంద్రబాబు శ్రీ వెంకటే శ్వర విద్యాలయం నుంచి డాక్టరేట్ ఇటీవల పొందారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో ఆయనకు ప్రిన్సిపాల్ సహచర అధ్యాపకులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఫైనాన్షియల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎన్‌టీపీసీ లిమిటెడ్ అనే అంశంపై డాక్టర్ పంచాక్షరి సురేంద్రబాబు పరిశోధన చేసినందుకు గానూ యూనివర్శిటీ వారు ఈ పీహెచ్‌డీ డిగ్రీ అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసన్న ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు. అంతకుముందు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రధానం



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రధానమని జిల్లా కెరియర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ మధు అన్నారు. కోవూరు మండలం పాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన శైలిలో మానసిక ఒత్తిడి, ఆందోళన సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ కారణంగా ఏకాగ్రత, ఓపిక, పట్టుదల, సమస్యలను ఎదుర్కొనే శక్తి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే సెల్‌ఫోన్, టీవీ, మొబైల్ గేమ్స్, ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి వాటికి విద్యార్థులు బానిసలైపోతున్నారన్నారు. ఈ కారణంగా ఏకాగ్రత, ఓపిక, ఏదైనా సాధించాలనే పట్టుదల సమస్యలు వచ్చినప్పుడు ఎదుర్కొనే శక్తి కోల్పోయి పలువురు ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు వారి పిల్లల శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీ, చంద్రమోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నేడు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయము

**బిట్రగుంట అక్టోబర్ 10 ప్రభాతవార్త:**బోగోలు మండల పరిధిలో ఉన్న చెంచులక్ష్మి పురం, జెపి గూడూరు, వడ్డీ పాలెం, ముంగమూరు సబ్ స్టేషన్ ల లో మరమ్మత్తు ల కారణంగా విద్యుత్ సరఫరా కు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ జడరాయ తెలిపారు.కావున వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## చిరుధాన్యాల పట్ల మహిళలు దృష్టి పెట్టాలి



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** తల్లులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలో చెర్లోపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహారం మాసోత్సవాల సందర్భంగా గర్భవతులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతు తీసుకునే ఆహారంతో చక్కెర, నూనెలు తగ్గించి ఆహారం తీసుకోవాలన్నారు. ప్రధానంగా చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు సమపాళ్లలో తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా చిన్నారులు ప్రాథమిక దశ నుంచి చేతులు పరిశుభ్రం చేసుకునేదానిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఐదు రకాల పద్దతులను విద్యార్థులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమా, ఆశా వర్కర్ బి. పరిమళ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ. కవిత, పి. కృష్ణవేణి, ఈ. భవాని, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## గ్రామ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ



**రాపూరు, అక్టోబరు10ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు అక్టోబరు 14, 15 తేదిలలో నిర్వహించనున్నట్లు రాపూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి మారెళ్ళ భవాని శుక్రవారం తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల ప్రకారం ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పంచాయితీలలో స్వయంగా ఆదాయాం పెంచుకోవడం ఎలా అన్న అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం వుంటుందన్నారు. రాపూరులోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ శిక్షణకు మండలంలోని అన్ని పంచాయితీల గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు హాజరు కావాలని ఆమె కోరారు.

## 14న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



**విడవలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు ఈనెల 14 తేదీ నుండి15 వరకు ఓ ఎస్ ఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ అభివృద్ధి, స్వంత పన్నులు, రుసుములు, అద్దెల ద్వారా సేకరించే ఆదాయాన్నిపై, ఈ శిక్షణ కార్యక్రమం జరుగును పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి మతోన్మాది దాడి



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడి మతోన్మాది దాడి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి తెలియజేశారు. జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై దాడిని ఖండిస్తూ శుక్రవారం కె.వి.పి.ఎస్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కావలి ఆర్.డి.ఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి.మాల్యాద్రి మాట్లాడారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చెప్పు విసిరిన రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు పూర్వం దేశంలో భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ఆర్.ఎస్.ఎస్ మతోన్మాదులు దాడులు చేస్తున్నారని తెలియజేశారు.భిన్న అభిప్రాయాలు,భిన్న సంస్కృతులు ఉన్న ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వంగా సుసంపన్నమైన భారతదేశాన్ని నిర్మించుకుంటున్న క్రమంలో దేశ ప్రజలు ఐక్యంగా ఇలాంటి దాడులను ఖండించాలన్నారు.రాష్ట్రపతి జోగించేసుకుని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కావలి మండలం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం. రాధాకృష్ణయ్య, ఆర్. సాయిరాం సింగ్, పి. శ్రీనివాసులు, కె.వి.పి.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.జాన్, ఎస్. మధు వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

## కండలేరులో 59.370 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు10ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జళాశయంలో 59.390 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్‌తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 3400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1670 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 200 క్యూసెకు,లో లేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1480 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## పాఠశాల ఆవరణంలో పారిశుద్ధ్య పనులు



**పొదలకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని బిరదవోలు చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఎం సుధాకర్ రావు తన సొంత నిధులతో పాఠశాల ఆవరణంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.పరిశుభ్రత లేకపోవడంతో దోమల వ్యాప్తి చెంది డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా, పాఠశాల ఆవరణంలోకి పాములు రాకుండా ముళ్ళ చెట్లను తొలగించి, గడ్డి మందు కొట్టించి పాఠశాలలను శుభ్రం చేసారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎం. సుధాకర్‌ను పలువురు అభినందించారు.

## 13నుండి15వరకు షెడ్యూల్ తెగలకు సంబంధించి ప్రత్యేక క్యాంప్‌లు

**ఆత్మకూరు ,అక్టోబరు10,ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం , మహిమలూరు, కరటంపాడు గ్రామ సచివాలయాల్లో ఈనెల 13,14,15 తేదీల్లో షెడ్యూల్ తెగల కొరకు ప్రత్యేకంగా ఆధాం క్యాంప్‌లు నిర్వహించబడతాయని ఆత్మకూరు ఎంపిడిఓ పఠాన్ రఫీఖాన్ తెలిపారు. 13వ తేదీ అప్పారావుపాళెం సచివాలయం లోని అప్పారావుపాళెం, బట్టేపాడు, నల్లపురెడ్డిపల్లి, మురగళ్ళ, కనుపూరుపల్లి, బండారుపల్లి గ్రామాలు, 14వ తేదీ మహిమలూరు సచివాలయ పరిధిలోని మహిమలూరు, నువ్వూరుపాడు, దేపూరు, రామస్వామిపల్లి, నాగులపాడు, చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామాలు, 15వ తేదీ కరటంపాడు సచివాలయ పరిధిలోని కరటంపాడు, ఆరవీడు, వెన్నవా, పడకండ్ల,వాసిలి, బి.చిరువెళ్ళ, పమిడిపాడు గ్రామాల్లోని షెడ్యూల్ తెగల ప్రజలు ఈ ఆధార్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

## సి.హెచ్.యడవల్లిలో పోషణమాసోత్సవం



**ఆత్మకూరు, అక్టోబరు10, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలో శుక్రవారం చెర్లోయడవల్లి ఎడబ్ల్యు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి హాజర య్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నా రుల్లో ఇటీవల కాలంలో ఊబకాయం సమస్య ఎక్కు వగా ఉందని ఈఊబకాయం వలన చిన్నారులు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున తల్లిదండ్రులు చిన్నారుల ఆహారపు అలవాట్లు విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. అదే విధంగా చిన్నారులు పోషణ, ఆరోగ్యం, విద్య విషయాల్లో తండ్రుల భాగస్వామ్యం ఎక్కవగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.విజయమ్మ, శాంతమ్మ, వసంత, నిరోషా, గర్భవతులు, బాలింతలు, కిషోరబాలికలు , మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత ఏఈ రాములు



**కొడవలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**మండలంలోని ఐదు విద్యుత్ సబ్ స్టేషన్లలో ఉదయం 9 నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఎం. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. గండవరం, కొత్త వంగళ్లు, పద్మనాభ సత్రం, యల్లాయపాలెం, రామన్నపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ లో రెండవ శనివారం సందర్భంగా మరమ్మతులు చేయడం జరుగుతుంది. ఒంటిగంట నుండి సరఫరా విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలం

– రిటైర్డ్ ఉపఖజానా అధికారి ఖలీల్ సాహెబ్

– సీనియర్ సిటిజన్స్, పట్టణం మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు సన్మానం




**పొదలకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలమని రిటైర్డ్ ఉప ఖజానా అధికారి ఖలీల్ సాహెబ్ పేర్కొన్నారు. శుక్రవారం భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ (న్యూఢిల్లీ) సౌజన్యంతో అమ్మ మహిళా సేవా సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున స్కూల్లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్, చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం చేశారు. అనంతరం పట్టణంలోని సీనియర్ సిటిజన్స్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని పొదలకూరులో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్‌టిఓ ఖలీల్ సాహెబ్, నాగార్జున స్కూల్ చీఫ్ అడ్వైజర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ లక్ష్మి దుర్గా, ఏఎంసీ డైరెక్టర్ పి ప్రభాకర్ ఆర్యవైశ్య నేతలు డాక్టర్ జే. బ్రహ్మయ్య, పొట్టి సుధాకర్, గుర్రం మీరా మధు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత, దేశ సమగ్రతకు పెద్దపీ వేస్తోందన్నారు. దేశ అభివృద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను రెండేళ్ళ పాటు జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజ్యాంగం అంటే కేవలం వేదికలపై ప్రదర్శించే పుస్తకం కాదని.. అందులోని విషయాలను పూర్తి భక్తితో పాటించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.రాజ్యాంగ దినోత్సవం కేవలం పార్లమెంటులో మాత్రమే జరుపుకునే సెలబ్రేషన్స్ కాదని.. దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ మహిళా సేవా సమాజ్ ప్రెసిడెంట్ సుమతి, సెక్రటరీ అహ్మద్, పాఠశాల డైరెక్టర్ చంద్రశేఖర్ ,ఏ.వో జివిఆర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికా సంరక్షణ దిశగా ముందుకు సాగాలి



**ఆత్మకూరు ,అక్టోబరు10,ప్రభాతవార్త :** బాలికలు తమ సంరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత పేర్కొన్నారు.శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పి.సునీలత ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల నుండి పట్టణంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనం తరం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు విద్య, వైద్యం పొందేందుకు, సంరక్షణకు , పలు సంక్షేమ పథకాలుప్రభుత్వం అమలు చేస్తుందని వారి రక్షణకు, న్యాయం పొందేందుకు అనేక చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. సమాజంలో బాలికల సామాజిక ఎదుగు దల గురించి తెలిపారు. ఆడపిల్లల సాధికారతను గౌరవించడానికి బాలికాదినోత్సవాన్ని జరుపుకు ంటున్నామన్నారు. నేటి సమాజంలో బాలికలు పోషించే కీలకపాత్రను బాలికాదినోత్సవం గుర్తు చేస్తుందన్నారు. బాలికలకు విద్య, వైద్యం,సంక్షేమం, రక్షణ పొందే హక్కులున్నాయని, వారికి ఎలాంటి అన్యాయం జరిగినా సత్వరన్యాయం కోసం పలు చట్టాలున్నాయన్నారు. భేటి బచావో–భేటీ పడావో లాంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయన్నారు.బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని అందుకు ప్రత్యేక చట్టాలు న్నాయని సిడిపిఓ సునీలత తెలిపారు.బాలికా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను, చట్టాలు సద్విని యోగం చేసుకోవాలని సిడిపిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పట్టణంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## వరల్డ్ మెంటల్ హెల్త్‌డే



**ఇందుకూరుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వరల్డ్ మెంటల్ హెల్త్‌డేను పురష్కరించుకుని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్ వైద్య సిబ్బంది, ఆశా వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం ద్వారా ఒత్తిడి ఆందోళన డిప్రెషన్ లాంటి సమస్యలతో బాధపడే వారిని మానసిక సమస్యలతో ఆత్మ హత్యా ప్రయత్నం చేసిన వారితో సన్నిహితంగా ఉంటూ కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా మెంటల్ హెల్త్ టీం డాక్టర్ క్రిస్టినా సైక్రియాటిస్ట్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం లేనిదే సంపూర్ణ ఆరోగ్యం లేదు అని మానసిక ఆరోగ్యం ఉండాలంటే మంచి ఆహారం సంపూర్ణ నిద్ర పాజిటివ్ థింకింగ్ నమ్మకమైన వ్యక్తులతో సమస్యలను పంచుకోవడం వ్యాయామం మెడిటేషన్ లాంటివి అలవర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రజలకు ఏవిధంగా అవగాహన కలిగించాలి అనే విషయాన్ని జిల్లా సైక్రియాటిక్ సోషల్ వర్కర్ కుంచెం జాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సీహెచ్ సుధాకరరావు, క్లినికల్ సైకాలజిస్టు కే.రేవతి, హెచ్ఈఈఓ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్లు రమా, సతీష్‌బాబు, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ మాధవ, సుధాకర్, వైద్య సిబ్బంది, ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త –వైద్యం** ప్రస్తుత వర్షాకాల సమయాల్లో నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి చెందడం వలన ,దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా నెల్లూరులోని రామచంద్రపురం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఉస్మాన్ సాహెబ్ పేట నాగులపుట్ట వీధిలో అనుమానిత డెంగ్యూ కేసు ప్రబలిన సందర్భంగా నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు ఆ ప్రాంతంలోని పరిసరాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో సిబ్బంది చేపట్టిన ఇండోర్ స్పేస్ స్ప్రే, యాంటీ లార్వా ఆపరేషన్లు లార్వా సర్వే, ఫీవర్ సర్వే పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్యుఓ నెల్లూరు యుఎల్‌బీ ఈ.శాంసన్‌బాబు, సూపర్‌వైజర్ శ్రీధర్, ఆరోగ్య సహాయకులు వెంకటేశ్వర్లు, నందకుమార్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లి, ఏఎన్ఎంలు, మలేరియా కార్యాలయ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**వింజమూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**వింజమూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈ నాగూర్ వలి తెలిపారు. ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ నందు అవసరమైన మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున వినియోగదారులు, ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## పోషణ ఆరోగ్యానికి ఎంతో మేలు



**వింజమూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పోషణ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వింజమూరు ఐసీడీఎస్ సీడీపీవో పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుండెమడకల మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసం మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడీపీఓ పద్మజ కుమారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబ్ 16వ తేదీ వరకు జరిగే 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆరు నెలల నుంఇ మూడు సంవత్సరాలు నిండిన పిల్లల తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఐసీడీవెస్ అడిషనల్ సీడీపీవో షర్మిష్ఠ సూపర్‌వైజర్ తేజస్వినిలు మాట్లాడుతూ కుటుంబ నిర్వహణలో పురుషుల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హౌస్ విజిట్ చేసి ఐసీడీవెస్ ద్వారా పిల్లలకు అదిస్తున్న పౌష్టికాహారాలను ఏ విధంగా వాడాలని దానిపై అవగాహన కల్పించారు. బాలామృతం, బాల సంజీవిని కిడ్స్, గుడ్లు, పాలు, క్రమం తప్పకుండా వాడుతూ ఆరోగ్యగకరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాధా శ్రీదేవి, ప్రకృతి ఎంఎల్ హెచ్‌పీ నాగమల్లేశ్వరి, ఆశా వర్కర్ లక్ష్మీదేవి, గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటం ప్రారంభం

**– మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను మాజీ మంత్రివ ర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేదల కోసం తెచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 10 కళాశాలలను చంద్రబాబు ప్రైవేటీకరణ చేయడం ప్రజా ద్రోహమని ఆయన మండిపడ్డారు. ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, పేదల ఆరోగ్య సేవలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను చంద్రబాబు ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం దారుణమని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని అసలు సహించబోదని హెచ్చరించారు. అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా 42 రోజులపాటు గ్రామ గ్రామాన, పట్టణ పట్టణాన సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 28న నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 12న జిల్లా స్థాయిలో భారీ ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరించి, నవంబర్ 26న వాటిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కి వినతి పత్రంగా సమర్పించనున్నట్లు ప్రకటించారు. చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తుందని డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పంచాయతీ విభజనకు 11మంది వార్డు సభ్యుల వ్యతిరేకత



**మర్రిపాడు, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీ విభజన అంశంపై గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ సమావేశంలో గ్రామస్తులు , వార్డు సభ్యులు ఒకేసారిగా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీని మూడు భాగాలుగా విభజించాలని కొందరు పెద్దలు చేసి న ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విలీనం ము ద్దు- విడిపోవడం వద్దు అంటూ నినాదాలు చేస్తూ గ్రామస్తులు ఏకతాసంకేతం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కటకం నర్సింహులు, ఎంపిటిసి సభ్యులు టమటం బాలగురవమ్మ, కోఆప్షన్ సభ్యుడు షేక్ హుసేన్‌సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని 12మంది వార్డు సభ్యుల్లో 11మంది సభ్యులు పంచాయతీవిభజనకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలిపారు. కేవలం 4వ వార్డు సభ్యుడు మాత్రమే విడిపోవాలనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. విలీనాన్ని సమర్ధిస్తూ , సర్పంచ్ కటకం నర్సింహులు, టిడిపి సీనియర్ ణాయకులు పావులూరి వెంకట్రామయ్య మాట్లాడుతూ గ్రామంలో శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే పంచాయతీ ఏకత్వమే అవసరమని ప్రజలంతా అభిప్రా యపడ్డారు. గ్రామాభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, ప్రజా సేవల సమర్థతకోసం ఒకటిగానే కొనసాగడం మంచి దన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల పాస్ బుక్కుల మంజూరులో తీవ్ర జాప్యం

**– క్రాప్‌లోన్ల మంజూరుకు బ్యాంకర్ల తిరస్కరణ**





**నెల్లూరు అగ్రికల్చర్ ,అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో రైతులు తమ పొలాలకు సంబంధించిన పాసు బుక్కుల మంజూరు కోసం ఎదురుచూ స్తున్నారు. గత ప్రభుత్వంలో సమగ్ర సర్వే అంటూ హడావిడి సృష్టించిన అప్పటి ముఖ్యమంత్రి జగన్ తన ఫొటోతో కూడిన పాస్ బుక్కులు రైతులకు అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పాస్ బుక్కుల మీద ఎవరి ఫొటో అక్కర్లేదంటూ ప్రభుత్వ యంబ్లంతో పాస్ బుక్కులు ముద్రించి ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ హామీ ఇప్పటికి నెరవేరకపోవడంతో నూతనంగా ముద్రించిన పాస్ బుక్కుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రబీ సీజన్ మొదలవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనైనా పాస్ బుక్కులు అందిస్తే రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని రైతు సోదరులు ఆలోచిస్తున్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడాల్సి న ప్రభుత్వాలు ఆ పక్రియను గాలికి వదిలేశాయి. దీంతో రైతులు రుణాల మంజూరు కోసం నానా తంటాలు పడుతున్నారు. దీనిపై నెల్లూరు రూరల్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్‌ను వివరణ కోరగా.. 1బి, అండగల్ అందిస్తే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. అలా కానిపక్షంలో రైతు పత్రాలకు సంబంధించి అఫిడవిట్ అందజేస్తే రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైతే తప్ప రూరల్ మండలంలో తమకు తాముగా అర్హులైన వారికి పాస్ బుక్కులు అందించలేమని అన్నారు. రూరల్ మండలంలో రీ సర్వే పూర్తి కావచ్చిందని, ఒక్క ఆమంచర్లలో మాత్రమే ప్రస్తుతం జరుగుతోందని త్వరలో పూర్తవుతుందని చెప్పారు. ప్రభుత్వం ఆదేశించిన వెంటనే రైతులకు పాస్ బుక్కులు అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ప్రారంభం కాబోతున్న రబీ సీజన్‌కి నూతన పాస్ బుక్కులు అందించాలని రైతులు కోరుతున్నారు.

## పేదల జీవితాలకు ఆలంబన సూపర్‌జీఎస్టీ 2.0



**వింజమూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దేశంలోని పేద మధ్య తరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు ప్రజా రంజక పాలన మెరుగుగా అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ప్రజలకు జీఎస్టీ 2.0 ప్రయోజ నాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ గురించి సంపూర్ణ వివరాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టారు. అంతే కాకుండా వ్యాపార కూడళ్లలో ర్యాలీలు నిర్వహించారు. వినియోగ వస్తువులపై ఎంత శాతం జీఎస్టీ తగ్గిందో వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని నేడు రెండు స్లాబులకు తీసుకురావడం పట్ల వ్యాపారులకు వినియోగదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధానికి ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారన్నారు. 12 శాతం ఉన్న జీఎస్టీ ప్రస్తుతం ఐదు శాతంకు తగ్గించారని తెలిపారు. బియ్యం ఉప్పు పాలు పప్పులు గుడ్లు తదితర ఆహార వస్తువులపై ఐదు శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా మినహాయించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులు ఉయోగించే నోటు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ ఉత్పత్తులపై జీరో జీఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. సామాన్యులు ఉపయోగించే 83 రకాల వస్తువుల మీద జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అన్నారు. గతంలో లైఫ్ ఇన్సూరెన్స్ మీద ఉన్న 18 శాతం క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధి ఔషధాలపై ఉన్న 12శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించారన్నారు. జీఎస్టీ తొలగించడం వలన ప్రతి కుటుంబానికి 15000 ఆదా అవుతుందన్నారు. ఆత్మ నిర్బర్ భారత్ లక్ష్యంగా కేంద్రం జీఎస్టీ 2.0 ప్రవేశపెట్టగా స్వర్ణాంధ్ర 2047 దిశగా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని 16 నెలల కూటమి పాలనలో జరిగిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇనగనూరి మోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, గురజాల వాసు నాయుడు, మంచాల శ్రీనివాస్ నాయుడు, చేబ్రోలు వసంత్ కుమార్, తిరుపతి ఆచారి, షేక్ ఖాజా మస్తాన్, ఏగినేని శ్రీనివాస నాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, మాధవ, ఏడుకొండలు, అంకయ్య, తనియారెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం



**చేజర్ల, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్స వాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిత్తలూరు ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ ఆరు నెలల నుండి మూడు సంవత్స రాలు నిండిన పిల్లల తల్లులకు పోషకాహార ప్రా ముఖ్యతను వివరించారు. అలాగే కుటుంబ నిర్వహణలో పురుషుల ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రభుత్వ అందజేస్తున్న బాలామృతం, బాల సంజీవిని కిడ్స్, గుడ్లు, పాలు, క్రమం తప్పకుండా వాడుతూ ఆరోగ్యకరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలకు ఊరట



**వింజమూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సామాన్య ప్రజల జీవితాల్లో భారీ ఉపశమనం కలిగిందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, జీఎస్టీ అధికారి వర ప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం వింజమూరు పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలను సందర్శించి జీఎస్టీ తగ్గింపు రేట్లు అమలవుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం జీఎస్టీ భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు. ఈ తగ్గింపుతో ప్రజలు కొనుగోలు చేయాలనుకున్న ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గడంతో సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో కే.రామారావు దుకాణం యజమానులు తదితరులు ఉన్నారు.

## కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ ఏర్పాటుకు హర్షం



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ ఏర్పాటు చేయడం పట్ల శుక్రవారం భారతీయ జనతా పార్టీ రావులపాలం నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఒకటవ పట్టణ కార్యాలయంలో బిజెపి నాయకులు మాట్లాడారు గతంలో కావలి రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని పలుమార్లు రైల్వే స్టేషన్ ఉన్నతాధికారులకు మరియు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ వినతులును పరిశీలించిన రైల్వే శాఖ అధికారులు లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వికలాంగులు ,బాలింతలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు స్వస్తి పలికేలా లిఫ్ట్ ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైల్వే శాఖ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అద్భుతమైన కృషి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు, కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాతపాటి వెంకటరమణారెడ్డి, కావలి ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్, యువమోర్చా పట్టణ నాయకులు మేదరమెట్ల మణిదీప్, దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే వైద్య కళాశాలలను నిర్మించాలి

**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార:** ప్రభుత్వమే వైద్య కళాశాలలు నిర్మించి తన ఆధ్వర్యంలో నడపాలని ఉమెన్ ఫోర్స్ సభ్యులు సి. శారద, జి. లావణ్య,పార్వతి శంకర్, ఎస్. కే ఫాతిమా, టి .సుజాత ఎస్.కె బుస్రా, విద్యావతి లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్య,వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలంటే,ప్రభుత్వమే విద్యా వ్యవస్థను, వైద్య వ్యవస్థను తన ఆధ్వర్యంలో ఉంచుకోవాలని తెలియజేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వమే నిర్మించి తన ఆధ్వర్యంలోనే నడపాలన్నారు. 17 వైద్య కళాశాలలు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉండగా అకస్మాత్తుగా వాటిని పి4 విధానం ప్రకారం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించడం దారుణమని, ప్రజా ద్రోహం అని తెలియజేశారు. నర్సీపట్నం లో నిర్మాణంలో వున్న వైద్యకళాశాల అసలు లేదని దానిపై జీ ఓ కూడా లేదని దమ్ముంటే నిరూపించమని స్పీకర్ స్థానంలో వున్న వ్యక్తి చెప్పడం విచారకరం అన్నారు. మాజీ సిఎం,పులివెందుల ఎం.ఎల్.ఏ హోదాలో గురువారం రోడ్ షో ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి అసంఖ్యాక ప్రజానీకం సాక్షిగా నర్సీపట్నం లో నిర్మాణంలో వున్న వైద్యకళాశాలను సందర్శించి అక్కడ వైద్య కళాశాల నిర్మాణం లో ఉందో లేదో నిరూపించడం జరిగిందని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా అందరూ దీనిని గమనించి వాస్తవం తెలుసుకుని ప్రభుత్వమే వైద్య కళాశాలలను తన భుజస్కంధాల పైన వేసుకుని నడిపించాలని డిమాండ్ చేశారు. నిజానికే బుజువు ఉంటుందని అబద్ధానికి కాదని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కనీస అవసరాలు ఆహారం ,ఆవాసం, ఆచ్ఛాదన, ఆరోగ్యం, విద్య బాధ్యతలను ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలే తీసుకోవాలి కానీ పి4 పేరుతో ప్రైవేట్ వ్యక్తుల వరం చేయరాదని తెలిపారు. ప్రజాసంఘాలు , ప్రజాస్వామ్యవాదులు ఏకతాటిపై నిలిచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి ఫలితం సాధించాలన్నారు.

## ఘనంగా వి.ఎస్.యు అంతర్ కళాశాలల ఉమెన్స్ క్రీడలు



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉమెన్స్ క్రీడలు కబడ్డీ, బాస్కెట్ బాల్ మరియు బ్యాడ్మింటన్ సింగిల్స్ అండ్ డబుల్ టోర్నమెంట్ విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి కళాశాల నందు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ టోర్నమెంట్ విక్రమ సింహపురి హబ్ యూ నివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్రాయలు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ శ్రీనివాస రావు అధ్యక్షతన ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు సుమారుగా 13 కళాశాలల నుండి ప్రాతినిధ్యం వహించడం జరిగింది. సుమారుగా 200 మంది మహిళ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. కబడ్డీ విన్నర్స్ గా కావలి శ్రీ సాయి కళాశాల,రన్నర్స్ గా కావలి జవహర్ భారతి కళాశాలలు విజయం సాధించడం జరిగింది. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్స్ గా నెల్లూరు జెనెక్స్ కళాశాల,రన్నర్స్ గా కావలి జవహర్ భారతి కళాశాలలు విజయం సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ చేవూరు మణికంత, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ విజయ కళ మరియు వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొనడం జరిగినది.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం



**వరికుంటపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట మేరకు ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పిన మాట ప్రకారం 15 వేల రూపాయలు ఆటో డ్రైవర్ల ఖాతాలో నగదు జమ చేయడం ఎంతో ఆనందంగా ఉందని టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి నాదెండ్ల రాజా అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్లు స్థానిక నాయకులు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు యువ నేత నారా లోకేష్‌బాబుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాలాభిషేకం నిర్వహించి వాహన మిత్ర కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆటో డ్రైవర్లు ఉత్సాహంగా బాణసంచా పేలుస్తూ డీజే సౌండ్ల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రుణం ఎప్పటికి తీర్చుకోలేనిదని ఇచ్చిన మాట ప్రకారం వాహన మిత్ర ద్వారా రూ.15వేలు ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గం ప్రజల కోసం ఎంతో పాటుపడుతున్నారని అటువంటి శాసనసభ్యులు నియోజకవర్గానికి దొరకడం, వరికుంటపాడు మండల వాసి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి రవి, ధనికుల నరసింహులు, దగ్గుబాటి మోహన్‌రావు, అడుసుమల్లి రమేష్‌బాబు, అడుసుమల్లి పిచ్చయ్య, వెంకట నారాయణ, రత్తయ్య, రాజేంద్ర, వెంకట రామయ్య, అరవ రమణయ్య, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణపై పోరాడుతాం

**– కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన కాకాణి**





**వెంకటాచలం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణ పై వైయస్సార్సీపీ పార్టీ పోరాటం ఉద్యమం లాగా సాగుతుందని జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోనే సర్వేపల్లి గ్రామంలో శుక్రవారం సాయింత్రం ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ ప్రజలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. ప్రజల సొమ్మైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కావడంతో పాటు, పేదల కోసం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కాకపోవడం వల్ల పేదలకు వైద్య సేవలు దూరమవుతాయిన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22వ తేదీ వరకు 4 రోజులపాటు అన్ని గ్రామాలలో, పట్టణాలలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలు సేకరిస్తునమన్నారు. నవంబర్ 6వ తేదీన సేకరించిన కోటీ సంతకాలను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కి వినతి పత్రం రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితా, మండల కన్వీనర్ మోహన్ నాయుడు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు మందల వెంకట శేషయ్య, తలూపురు కోదండ రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి మండలంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ పోటీలు



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం కోవూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు , ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ , యోగా పోటీలను ఎంఈవో రహీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఈ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి. సులోచన, స్వాతి, తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా ఖోఖో ఎంపికలు



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ పోటీలు ఎంపికలో భాగంగా ఖోఖో బాలికల టీమ్‌కు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రహీమ్ మాట్లాడుతూ ఇటు వంటి పోటీల పట్ల విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. ఇటువంటి క్రీడలు దేహదారు ఢ్యాన్ని పంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, సునీత, పీఈటీ నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నేడు 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** కోవూరులోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పనులు జరుగుతున్న దృష్ట్యా కోవూరు మండలంలోని పడుగుపాడు ఇనమడుగు గంగవరంగ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 9 నుంచి మధ్యాహ్నం1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ప్రజా ప్రతినిధులతో అధికారులు ముఖాముఖి సమావేశం





**కొడవలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మధ్య ముఖాముఖి సమావేశం జరిగింది. కొన్ని పంచాయతీల్లో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజా ప్రతినిధులు తెలుపగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ సమస్యను పరిశీలన చేసి పరిష్కరిస్తామని బదులిచ్చారు. అనంతరం తహశీ ల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ రేషన్ దుకాణం గురించి తెలపడం సంబంధిత విఆర్ఓ ని పంపి విచారిసామన్నారు. గ్రామపంచాయతీలో పారిశుధ్య లోపం ఎక్కడ కూడా ఉండకూడదని పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, ఉప ఎంపీపీ, మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారిని వసంత కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నిర్మల, నాగభూషణమ్మ, విద్యుత్ శాఖ ఏఈ రాములు, హౌసింగ్ ఇన్చార్జి ఏఈ వంశీకృష్ణ, ఏపీఎం కృష్ణవేణి, పలుశాఖ అధికారులు,మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో బంకింగ్ కెనాల్ కు దారి



**విడవలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దపాలెం పంచాయతీ గ్రామ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లాలంటే బంకింగ్ కెనాల్ ద్వారా వెళ్లాలి అది కాస్త పూర్తిగా పుడపోవడంతో మత్స్యకారులు అనేక ఎదుర్కొ ంటున్న క్రమంలో జీవన ఉపాధి కల్పించే తీరం కెనాల్ దారి కొరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం, సముద్రంలోకి వెళ్లాలంటే కెనాల్ ద్వారానే వెళ్లాలి 50 మీటర్లు పుడిన పూడిక తొలగిస్తే కానీ దారి ఏర్పడుతుంది. తద్వారా మత్స్యకారులు తీరంలోకి వేటకు వెళతారని విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కాలువ పూడిక పనుల కోసం ఆమె సొంత నిధులతో పూడికతీత మిషన్ ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, కాపులు ఎమ్మెల్యేకు కాపులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల బాలికల సమానత్వాన్ని పాటించండి

**– బాలికల పట్ల వివక్షతను విడనాడండి – డీఎంఅండ్‌హెచ్ఓ వి.సుజాత**



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త – వైద్యం :** బాలుడైనా, బాలికైన ఒకటేనని వారి ఇరువురిని సమాజంలో సమానంగా చూడాలని, బాలికల పట్ల వివక్షతను విడనాడాలని డీఎంహెచ్ఓ వి.సుజాత పేర్కొన్నారు. అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ముందస్తుగా శుక్రవారం దర్గామిట్ట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని దీని దృష్టిలో పెట్టుకొని బాల బాలికలను సమానంగా చూడాలన్నారు. లింగ నిష్పత్తి సమతుల్యానికి గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షల నిషేధం చట్టం పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఫలితంగా రాష్ట్రంలోనే జిల్లా లింగ నిష్పత్తిలో నాలుగో స్థానంలో ఉందని వెల్లడించారు. ప్రతి 1000 మంది బాలురకు 1011 మంది బాలికలు ఉన్నారని తెలియ జేశారు. బాలికల పట్ల వివక్ష తగదన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆడ పిల్లలకు విద్య ఆరోగ్యం రెండు కళ్ళలాంటివని ఈ రెండు రంగాల్లో ప్రతి విద్యార్థిని ఉన్నతంగా ఉండాలని ఉద్బోదించారు. బాలికా దినోత్స వం సందర్భంగా విద్యార్థి నీలకు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం తదితర అంశాలలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన బాలికలకు జ్ఞాపికలను, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడిమియాలజిస్ట్ డాక్టర్ భాస్కర్, డీపీఎంఓ డాక్టర్ ఎం.రమేష్, డీఎంఓ ఇ.హుస్సేనమ్మ, డెమో కే.కనకరత్నం, ఎంఓ కే.కుసు మకుమారి, సీఓ వెంకటేశ్వర్లు, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వదేశీ ఉత్పత్తులను ఆదరిద్దాం.. ఎగుమతులను ప్రోత్సహిద్దాం.. తద్వారా దేశ ఆర్థికాభివృద్ధిని సాధిద్దాం

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి**



**నెల్లూరు అగ్రికల్చర్ అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోడీ స్వయం సమృద్ధి భారత అభియాన్ పేరుతో సెప్టెంబర్ 25 పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి రోజు నుంచి డిసెంబర్ 25 భారతరత్న అటల్ బిహారి వాజయ్ పేయి జయంతి వరకు స్వయం సమృద్ధి భారత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వంశీధర్‌రెడ్డి నేతృత్వంలో స్వయం సమృద్ధి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని స్వదేశీ వస్తువులను తయారు చేయడం వాటిని ఎగుమతి చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చేయూతనివ్వాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఏపీఎస్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో స్వదేశీ ఉద్యమం ఎలాగైతే చేశామో అలాగే మనమందరం స్వదేశీ వస్తువులు తయారు చేయడం, సొంత టెక్నాలజీని పెంపొందించుకోవడం ఇతర దేశాల మీద ఆధారపడకుండా మన వస్తువులు మనమే తయారు చేసుకోవడం అలవర్చుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ అశోక్ రాజు, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్‌కుమార్ యాదవ్, ఆత్మ నిర్బర్ భారత్ కన్వీనర్ హర్షవర్ధన్, భరత్‌రెడ్డి, హరిగోపాల్‌రెడ్డి, సుభాషిణి, కే.వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, ఫణిరాజు, కాసా శ్రీనివాసులు, పెంచలయ్య, సృజన, రత్నం నాయుడు, జిల్లా మీడియా ఇన్‌చార్జి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండడం ఆంధ్రుల అదృష్టం

ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు
ఆ పదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం
అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో CMRF ద్వారా కోవూరు నియోజకవర్గంలో
16 విడతలుగా 387 మందికి 4 కోట్ల 44 లక్షల ఆర్థిక సహాయం అందించాం
ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం
నెల్లూరు పార్లమెంట్ పరిధిలో
40 మందికి దాదాపు 1 కోటి రూపాయల CMRF చెక్కులు అందించాం : ఎమ్మెల్యే



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త** పరిపాలనా దక్షత కల్గిన చంద్రబాబు నాయుడు గారి పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో దూసుకుపోతుంద న్నారు ఎమ్మెల్యే నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గం,నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని 36 మంది అనారోగ్య పీడితులకు 48 లక్షల 47 వేలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడుకి ఆమె శుభాకాంక్షలు తెలియ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో కోవూరు నియోజకవర్గంలో 16 విడతలుగా 387 మంది అనారోగ్య బాధితులకు 4 కోట్ల 44 లక్షల CMRF చెక్కులు అందచేశామన్నారు.నెల్లూరు పార్లమెంట్ నియోజకర్గ పరిధిలో CMRF ద్వారా 40 మందికి దాదాపు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరంలాంటిదన్నారు. ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేని పేదలు అనారోగ్యం పాలైతే ఇంటి పెద్దలా ఆదుకుంటున్నారని సిఎం చంద్రబాబు నాయుడు గారిని ఆమె కొనియాడారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అందిస్తున్న మానవతా సహాయానికి కోవూరు ప్రజానీకం తరుపున ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఆపదలో వుంటే ఆదుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్ని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చిరెడ్డి పాళెం రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కోవూరు, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వీరేంద్ర నాయుడు, జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహకంగా క్రికెట్ కిట్ల అందజేత

కోవూరు మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ
క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి : ఎమ్మెల్యే



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త** యువతను క్రీడల్లో ప్రోత్స హించే ఉదేశంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా కిట్లను అందజేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్ర మంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు బిట్ 1,బిట్ 2లకు సంబం ధించిన యువ కులకు15 క్రికెట్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు క్రీడాకారులను ప్రోత్స హించడంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయన ప్రోత్సా హంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే తాము ఎంతో సంతోషిస్తామని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢ త్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. యువతను ప్రోత్స హించేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్, టిడిపి నాయకులు జెట్టి మదన్ రెడ్డి పడుగుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు రమేష్,కరేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 28న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై ర్యాలీ



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తుందని, దానిపై మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోరాటం నిరంతరం చేయడం జరుగుతుందని మాజీ మంత్రి , పీఏసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని నివాసంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్‌పరం చేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఆనందం కరువైందన్నారు. గతంలో ప్రతి లబ్దిదారుని ముంగిటికే ప్రభుత్వ పథకాలు తీసుకువస్తే ప్రస్తుత ఈ కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. కోవూరు మండలంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ప్రదర్శన, ర్యాలీని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన కన్వీనర్లు, సీనియర్ పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వేమిరెడ్డి కోటారెడ్డికి ఘన సన్మానం



**కోవూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన వేమిరెడ్డి కోటారెడ్డిని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించిన జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ సన్నపురెడ్డి వేణు గోపాల్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి కుటుంబం అంటేనే దానాలకు, ధర్మాలకు ఆలయాల అభివృద్ధికి, సామాజిక సేవకు కట్టుబడిన కుటుంబం అన్నారు. అటువంటి వ్యక్తిని ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు బాలరవి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాజీ సభ్యులు ముసలి సుధాకర్, కోవూరు నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి నాటకరాణి వెంకట్, తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం



**వెంకటాచలం, అక్టోబరు 10, ప్రభా తవార్త:** జిల్లాలో పలు ప్రాజెక్టుల ప్రా రంభోత్స వాలకు విచ్చేసిన రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయు డికి ప్రజాప్రతి నిధులు, అధికారులు ఘ నస్వాగతం పలికారు. శుక్ర వారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రా మంలో నందగోకులం లెఫ్‌స్కూల్, నంది పవర్ బుల్ ప్రాజెక్టు, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఈథనాల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించారు. తొలుత ఈద గాలి గ్రామసమీపంలోని నందగోకులం హెలీప్యాడ్‌కు మధ్యాహ్నం 3.14 గంట లకు సీఎం చేరుకున్నారు. సీఎంకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి, కోవూరు, కందుకూరు, కావలి, గూడూరు, వెంకటగిరి,సూళ్లూరుపేట శాసనసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు, శ్రీ దగుమాటి కృష్ణారెడ్డి, శ్రీపాశం సునీల్ కుమార్, శ్రీ కురుగొండ్ల రామకృష్ణ, శ్రీమతి నెలవల విజయశ్రీ, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చెర్మన్ శ్రీ అబ్దుల్ అజీజ్, ఆర్టీసీ జోనల్ చెర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చెర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డా.అజితా వేజండ్ల, జాయింట్ కలెక్టర్ శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు ఘనస్వాగతం పలికారు.

**ఘనంగా వీడ్కోలు:** ఈదగాలి గ్రా మంలో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్స వాల అనంతరం సాయంత్రం 4.53 గంటలకు నందగోకులం హెలిప్యాడ్‌కు చేరుకున్న సీఎం హెలికాప్టర్‌లో విజయవాడకు బయలు దేరివెళ్లారు. సీఎంకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనం గా వీడ్కోలు పలికారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన మంత్రి నారాయణ

- బాధితులకు మంత్రి నారాయణ సొంత నిధులు అందజేత
- మంత్రికి ధన్యవాదాలు తెలిపిన అగ్ని ప్రమాద బాధితులు
- నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ బాధితులకు టీడీపీ శ్రేణుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారు. నెల్లూరు నగర ప్రజలన్న, నిరుపేదలన్న మంత్రి నారాయ ణకు ఎనలేని అభిమానం, ఎక్కడ ఉన్న ఏ పనిలో ఉన్న నిరంతరం నెల్లూరు నగర ప్రజల గురించి ఆలోచించే మంచి మనసున్న వ్యక్తి మంత్రి నారాయణ. ఏ కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించండి అని మంత్రి చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఇటీవల నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ సముదాయంలో అగ్ని ప్రమాదం సంభవించి వ్యా పారస్తులకు నష్టం వాటిల్లిందని మంత్రి నారాయణ దృష్టికి టీడీపీ శ్రేణులు తీసుకెళ్లారు. ఈ మేరకు సమా చారం అందుకున్న మంత్రి నారాయణ వెంటనే అధికారులను, టీడీపీ శ్రేణులను పంపి పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో చెప్పిన మాట ప్రకారం సంతపేట పాత దుస్తుల మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు శుక్రవారం టీడీపీ శ్రేణుల చేతుల మీదుగా మంత్రి నారాయణ సొంత నిధులను అందజేయించారు. మార్కెట్లో పూర్తిగా దగ్ధమైన 8 దుకాణాల వారికి 50 వేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న 12 దుకాణాల వారికి 25 వేల రూపాయలు, 30 దుకాణాల వారికి పది వేల రూపాయలు వంతున మంత్రి నారాయణ సొంత నిదుల నుంచి సహాయం అందించారు. అదే విధంగా అగ్ని ప్రమాదంతో దుకాణాల రూపు రేఖలు మారిపోయాయి. ఆ దుకాణాలకు మరమ్మత్తులు చేయించి నూతన రంగులు వేయించేందుకు మంత్రి నారాయణ ప్రత్యేక చొరువ చూపారు. అదే విధంగా భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని బాధితులకు మంత్రి నారాయణ దైర్యం చెప్పారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి నారాయణకు జేజేలు పలికారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ వెంటే తాముంటామంటూ భరోసా ఇచ్చారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 51 క్లస్టర్ ఇన్‌చార్జి శశి, అధ్యక్షుడు ప్రశాంత్, డిప్యూటీ కమీ షనర్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని సత్కరించిన జనసేన నేత నూనె



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త-విద్య** : నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని శుక్రవారం జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ మర్యాదపూర్వకంగా కలసు కున్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున యాదవ్ ముఖ్య మంత్రికి కిరీటాన్ని తొడిగించి, ఖడ్గాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతు జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలవటం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అములు చేయటం శుభపరిణామమన్నారు. మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండ్ల ఉచితం, పెన్షన్ల పంపిణీ, ఆటో కార్మికులకు అండగా, తల్లికి వందనం, వంటి కార్యక్రమాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. అలాగే రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాకు రావాల్సిన నిధులను సేకరించటంలో సఫలీకృతం అయ్యారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందనుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు , వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అపస్మా ఆధ్వర్యంలో భవిష్యనిధిపై అవగాహన సదస్సు



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త-విద్య** శుక్రవారం నగరంలోని స్థానిక నేతాజీ ఫైలెట్ హైస్కూల్‌లో అపస్మా ఆధ్వర్యంలో భవిష్యనిధి, కార్మికశాఖ, ప్రధాన మంత్రి వికసిన భాతర్ , రోజ్ గర్ యెజన తదితర కార్యక్రమాలపై పాఠశాలల నిర్వాహకులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యరకమంలో ముఖ్యఅతిధులుగా భవిష్యనిధి అధికారులు కృష్ణారావు, సత్యనారాయణ, జాయింట్ కమిషనర్ నజీర్, కావలి కార్మిక శాఖ అధికారి హరిబాబు పాల్గొని పాఠశాలల నిర్వాహకులు అడిగిన ప్రశలకు సమాదానాలు ఇచ్చారు. అనంతరం అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు,సిబ్బంది భవిష్యనిధి ఎంట్రీలు, కార్మిక శాఖ అధికారుల నియమాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమ అధ్యక్షులు అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు చిన్ని పాఠశాలల నిర్వాహకుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి కృష్ణారావు, రాష్ట్ర సలహాదారుడు వెంకటరామయ్య, నగర అధ్యక్షులు వెంకటేశ్వరర్‌రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులువెంకటాద్రి, నాయకులు దర్శి అంకిరెడ్డి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాల్లో వెలుగునింపిన నాయకుడు సీఎం : ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన నాయకుడని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడారు రాష్ట్ర అభివృద్ధి శిల్పిగా, టెక్నాలజీ రాష్ట్రానికి పునాది వేసిన నేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గర్వకారణమైన రోజని, అభివృద్ధి అనే పదానికి అర్థం చెప్పిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సామాన్య స్థాయి నుంచి అసమాన్యమైన నాయకుడిగా ఎదిగి, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేశారన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు ఎదురైనా వెనుదిరగని ధైర్యం, దూరదృష్టి, కష్టపడే స్వభావం చంద్రబాబు నాయుడు గారిని ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని టెక్నాలజీ, పరిశ్రమ, విద్య, వ్యవసాయం అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు ఆయనే అని, రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు తీయడానికి కారణమైన వ్యక్తి మన సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. ఇలాంటి దూరదృష్టి గల నాయకుడి సాన్నిధ్యంలో పని చేయడం నాకు గౌరవంగా ఉందన్నారు. ఆయన శిష్యునిగా, ఆయన ఆలోచనలను అమలు చేసే అవకాశాన్ని పొందడం నా జీవితంలో గొప్ప భాగ్యం అన్నారు. మా అభివృద్ధి ప్రదాతకు కావలి ప్రజానీకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఆయనకు దేవుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మరో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని నడిపిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## రబీ సీజన్ పంటలపై రైతులకు అవగాహన



**సైదాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న రైతు సేవ కేం ద్రాన్ని మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావ తి శుక్ర వారం పరిశీలించారు. ఈ సందర్భంగా మలిచేడు గ్రామంలో రబీ సీజన్ పంటలపై రైతు లకు అవగాహన కల్పించారు. రబీ సీజన్ పనులు మొదలు కానున్నందున ప్రతి రైతు విత్తనాల శుద్ధి నుంచి కోతల వరకు రైతులు చేపట్టాల్సిన అంశా లపై ఆమె రైతు లకు వివరించారు. వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యేను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాచలంలోని ఈదగాలి గ్రామంలో బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వేదికపై రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా, విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఏర్పాటుకు 43 కోట్ల రూపాయలతో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. ఈ నెలాఖరు లోపల ఈ పనులు పూర్తవుతాయని దీనివల్ల రూరల్ నియోజకవర్గం 80 వేలమందికి పైగా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బుక్ లెట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. దీనికి చంద్రన్న విద్యుత్ వెలుగులుగా నామకరణ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యేకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు.

## తూర్పుపడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి

- సీఎంకి నుడా చైర్మన్ కోటంరెడ్డి వినతి



**నెల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త –వైద్యం** తూర్పు పడమర ప్రాంత వాసుల చిరకాల కోరిక.. రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబుకి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వినతిపత్రం అందజేశారు జిల్లాకు వచ్చిన సీఎంని హెలిప్యాడ్ వద్ద కోటంరెడ్డి కలిశారు నెల్లూరులో సుమారు 10 లక్షల జనాభా ఉందన్నారు. తూర్పు పడమర ప్రాంతాలను కలుపుతూ మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయన్నారు. వర్షాకాలంలో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మరో రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

## వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం దుర్మార్గమైన చర్య



కావలి,అక్టోబర్ 10, ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం దుర్మార్గమైన చర్యని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్,కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఆయన నివాసం వద్ద మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. మాజీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కళాశాలను ఈ రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అందులో దాదాపు 8000 కోట్ల రూపాయలతో వైద్య కళాశాలలను సాంక్షన్ చేయించడం జరిగిందని తెలియజేశారు.అందులో 7 మెడికల్ కళాశాలలను 3500 కోట్ల రూపాయలతో ప్రారంభించడం కూడా జరిగిందని తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించి మిగిలిన మెడికల్ కళాశాలలను పూర్తి చేయలేక కళాశాలలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తామన్నడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు. ఈ ప్రైవేటీకరణ వలన పేద వైద్య విద్యార్థులు ,పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతారని తెలియజేశారు. దీనికి నిరసనగా రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈనెల 28 వ తేదీన నియోజకవర్గ స్థాయిలో ఆర్డీవో కార్యాలయంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేసి వినతి పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. నవంబర్ 25 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాలను గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. సంతకాల సేకరణలో మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమం లో కావలి పట్టణ వైసిపి అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుమర్లపూడి వెంకట నారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, వైసిపి నాయకులు చెన్ను ప్రసాద రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్న పుల్లయ్య, దామిశెట్టి సుధీర్ నాయుడు, కుందుర్తి శ్రీనివాసులు,కుందుర్తి కామయ్య , నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి , షాహుల్ హమీద్ ,మండలి కృష్ణారావు,పాలవల్లి పద్మనాభ రెడ్డి,షేక్ పార్థు,షేక్ నాయబ్ రసూల్, ద్రోణాదుల వెంకట్రావు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్దాల చంద్రబాబుకి బుద్ధి చెప్పాలి : మాజీ మంత్రి కాకాణి





**వరికుంటపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** అబద్దపు హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అముల పరచకుండా మాటలతో మాయ చేస్తున్నాడని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని విరువూరు గ్రామంలో వైసీపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం ఎంతటి దిగజారుడుతనానికి అయినా నిసిగ్గుగా వ్యవహరించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్న ఘనత దక్కించుకుందన్నారు. గత వైసీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అదనంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు ఇంటింటా తిరుగుతూ బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ అంటూ ప్రచారం చేసి అధికారిన్ని దక్కించుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తూతూ మంత్రంగా అందజేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను జగనన్న ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టగా అందులో కొన్ని కాలేజీలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయని, అయితే ఇప్పుడు చంద్రబాబునాయుడు 11 మెడికల్ కాలేజీలోని ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నకిలీ మద్యంలో మొత్తం టీడీపీ నేతలు ఉన్నారని దానికి ప్రధాన సూత్రదారి జయచంద్రరెడ్డి టీడీపీ తరుపున పోటీ చేసిన వ్యక్తి అని విమర్శించారు.ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నారై అని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన మట్టి అమ్మడం, జామాయిల్ కొట్టడం మరి ఏమి చేయట్లేదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందుగా విరువూరు బస్టాండ్ సెంటర్ నుండి వేదిక వద్దకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మురళీధర్, పరిశీలకులు వెంకటరెడ్డి, ధనుంజయరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ యువ నాయకులు మేకపాటి అభినవ రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు.వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. 17 మెడికల్ కాలేజీలకు సంబంధించి జగనన్న ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా నెల్లూరు జిల్లాలో మొదటి సంతకం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభమైంది. నూతనంగా పార్టీలో పదవులు పొందిన నేతలను ఘనంగా సన్మానించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, వైసీపీ ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ ముడియాల మురళీకృష్ణారెడ్డి, వింజమూరు జడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వరికుంటపాడు ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ, సీనియర్ నేతలు చేజర్ల సుబ్బారెడ్డి, అల్లూరి రాజు, ఉదయగిరి నియోజకవర్గ బూత్ కన్వీనర్ యర్రగుటి చెంచురెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెం బర్ మాగంటి శ్రీనివాసులు, నేతలు గోను శ్రీ కాంత్‌రెడ్డి, బత్తుల వెంకట రమణయ్య, ముడియాల ఫకీర్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అడుసుమల్లి సిసింద్రీ, దేవరపు మధు, షేక్ బుజ్జా, ముల్లంగి శ్రీధర్, తిరుపతిరెడ్డి, చిందే నవీన్, చిందే భాస్కర్, బత్తుల నరసింహారావు, వివిధ మండలాల నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

